# కాంగ్రెస్ జెండా..దేశ ప్రజల అండ

- ఓటమి భయంతోనే చిల్లర రాజీయాలు..
- కోమరారం,బోడును మండలాలుగా చేసే బాధ్యత నాదే..
- ప్రచారంలో ఉత్సాహంగా పాల్గొన్న యువత..
- రోజురోజుకు కోరంకు పెరుగుతున్న నీరాజనం..
- అలుపెరగని ప్రచారంతో తిరుగులేని శక్తిగా కోరం..



**ఇల్లందు,నవంబర్16(కెరటం ప్రతినిధి)**

కాంగ్రెస్ జెండా..దేశ ప్రజల అండా అని ఇల్లందు కాంగ్రెస్ అభ్యర్థి కోరం కనకయ్య అన్నారు.శాసనసభ ఎన్నికల్లో నియోజకవర్గంలో కోరం కనకయ్య ప్రచారంలో మునిగిపోయారు. గురువారం మండల పరిధిలోని మర్రిగూడెం, పోలారం, పోచారం, కొమరారం గ్రామాల్లో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజల ఆశీర్వాదం ఈసారి బలంగా ఉందని,ఇల్లందు నియోజకవర్గంలో ముచ్చటగా మూడోసారి కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేస్తామని ధీమా వ్యక్తం చేశారు.రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రూ.2లక్షల రుణమాఫీ, రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 2లక్షల ఉద్యోగాలు, నిరుద్యోగులకు నెలకు రూ.4వేల నిరుద్యోగ భృతి, రూ.500లకే వంటగ్యాస్ తో పాటు మేనిఫెస్టోలో పేర్కొన్న పథకాలన్నింటినీ అమలు చేస్తామన్నారు.రాష్ట్రంలో రైతులకు ఉచిత విద్యుత్ అందించిన ఘనత కాంగ్రెస్ పార్టీకి,మాజీ ముఖ్యమంత్రి వైఎస్ఆర్ కే దక్కుతుందని గుర్తుచేశారు. అదేవిధంగా కాంగ్రెస్ హాయంలో ప్రతీ గ్రామంలో పదుల సంఖ్యలో ఇందిరమ్మ ఇళ్ళు,రాజీవ్ ఆరోగ్యశ్రీ, 108 తదితర వైద్య సేవలు అందించిన ఏకైక పార్టీ కాంగ్రెస్ అని కొనియాడారు. ఎమ్మెల్యేగా కొనసాగిన తాను నియోజకవర్గానికి 1500లకు పైగా డబుల్ బెడ్ రూమ్ లు మంజూరు చేయించానని,మరి ఎమ్మెల్యేగా గెలిచిన హరిప్రియ ఇప్పటివరకు ఎన్ని డబుల్ బెడ్ రూమ్‌లు మంజూరు చేసిందో తెలపాలన్నారు. ఇటీవల కాలంలో ఓటమి భయంతో కొంతమంది నాయకులు చేస్తున్నటువంటి చిల్లర మాటలు,వెకిలి చేష్టలు ప్రజలు గమనిస్తూనే ఉన్నారన్నారు. ఈ ఎన్నికల్లో చేతి గుర్తుపై తమ అమూల్యమైన ఓటు వేసి కాంగ్రెస్ పార్టీని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో వైఎస్సార్ టీపీ పార్లమెంట్ ఇంఛార్జి బాణోత్ సుజాత,మండల పార్టీ అధ్యక్షుడు పులి సైదులు,ప్రధాన కార్యదర్శి అరెం కిరణ్,ఎంపీటీసీలు బాణోత్ రోజా,మండల రాము,పూనెం సురేందర్, పాయం కృష్ణప్రసాద్, ఉప సర్పంచ్ తాటి రాంబాబు,వార్డు సభ్యుడు బాణోత్ రాంబాబు,నాయకులు కిన్నెర నర్సయ్య,చెన్నూరి శ్రీను, చెన్నూరి కృష్ణ, ఉపేందర్, రాంబాబు, సువర్ణపాక సత్యనారాయణ, తాటి బిక్షం, ముక్తి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

**ఓటమి భయంతోనే చిల్లర రాజీయాలు..**

అధికార పార్టీకి ఓ వైపు రాజీనామాలు..మరో వైపు నిరసన సెగ ఎదురు అవడంతోనే బీఆర్ఎస్ నాయకులు ఓటమి భయంతో ప్రజలని మభ్యపెట్టి కాంగ్రెస్ పార్టీపై విమర్శలు చేస్తూ చిల్లర రాజకీయాలు చేస్తున్నారని అన్నారు.త్వరలోనే అధికార పార్టీకి తగిన గుణపాఠం చెప్తామన్నారు.

**కోమరారం,బోడును మండలాలుగా చేసే బాధ్యత నాదే**

నియోజకవర్గ పరిధిలోని ఎన్నో ఏళ్ళ చిరకాల కోరిక అయిన కోమరారం,బోడు గ్రామ పంచాయితీలను మండలాలుగా ఏర్పాటు చేయడంలో అధికార పార్టీ ఎమ్మెల్యే హరిప్రియ నాయక్ పూర్తిగా విఫలమయ్యారన్నారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే నూరుకు నూరు శాతం మండలాలుగా ఏర్పాటు చేసే బాధ్యత నాదే అని హామీ ఇచ్చారు.దీంతో రెండు గ్రామాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

**ప్రచారంలో ఉత్సాహంగా పాల్గొన్న యువత**

బీఆర్ఎస్ పాలనలో యువతకు సకాలంలో ఉద్యోగాలు భర్తీ చేయకపోవడంతో ఉజ్వల భవిష్యత్ కొరకు పెద్ద ఎత్తున యువత కాంగ్రెస్ పార్టీ ప్రచారంలో ఉత్సాహంగా పాల్గొంటున్నారు.యువత చేతిలోనే జాతి భవిత ఆధారపడిందన్నారు.

**రోజురోజుకు కోరంకు పెరుగుతున్న నీరాజనం**

కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా కోరం కనకయ్య ప్రచారంలో దూసుకెళ్తూ అధికార పార్టీ అభ్యర్థికి ముచ్చెమటలు పట్టిస్తున్నారు.అడుగడుగునా ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు.ఎన్నికల వేళ జరుగుతున్న రాజకీయ సమీకరణలో కాంగ్రెస్ పార్టీలోకి ఆయన సమక్షంలోనే ప్రజాప్రతినిధులు కండువా కప్పుకోవడంతో గెలుపుకు మరింత బలం చేకూరుస్తుంది.దీంతో ప్రజలు కోరం కనకయ్యకు నీరాజనం పడుతున్నారు.





# శ్రీనగర్‌లో జోరుగా బీఆర్ఎస్ ప్రచారం..

- వట్టికొండ సాంబశివరావు, కొల్లు పద్మ ఆధ్వర్యంలో ప్రచారం
- పాల్గొన్న వనమా మనవరాళ్లు అలేఖ్య, హర్షిని,మనిషా
- ప్రచారంలో ప్రజల నుంచి విశేష స్పందన..



**లక్ష్మీదేవిపల్లి, నవంబర్16(కెరటం ప్రతినిధి)**

శ్రీనగర్ గ్రామ పెద్దలు, రైతు సమన్వయ సమితి కన్వీనర్ వట్టికొండ సాంబశివరావు, శ్రీనగర్ సీనియర్ ఎంపీటీసి, ఎంపీటీసీల సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అద్యక్షురాలు కొల్లు పద్మ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు గెలుపు కోసం వారి మనవరాళ్లు అలేఖ్య, హర్షిని,మనిషా శ్రీనగర్ పంచాయతీ అశోక్ నగర్ పంచాయతీలలో వినూత్నంగా ప్రచారం చేశారు. వనమా చేసిన అభివృద్ధి ని చెబుతూ ప్రతి క్షణం ప్రజలకోసమే పాటు పడుతూ వారి కష్టసుఖాలు పంచుకుంటూ మా తాత, మా కుటుంబ సభ్యులతో కలిసి ఉన్న దానికంటే ప్రజలతో కలిసి ఉండటమే చాలా ఇష్టం వయసుని సైతం లెక్కచేయకుండా తన ఆరోగ్యం ఏమైనా పర్వాలేదు అని కరోనా లాక్‌డౌన్ టైంలో కూడా ప్రజలు ఇబ్బంది పడకూడదు అని ప్రతి గ్రామానికి వచ్చి ప్రతి ఇంటికి బియ్యం, నిత్యావసరాల సరుకులు, కూరగాయలు పంచిన ఘనత వనమాదేనని తెలిపారు. ఎప్పుడూ ప్రజలకోసమే ఆలోచించే మా తాత వనమాని కారు గుర్తు పై ఓటు వేసి బారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.

వనమాని గెలిపిస్తే సీఎం కేసీఆర్ ప్రవేశ పెట్టిన తెల్లరేషన్ కార్డు ఉన్న వారికి అందరికీ సన్నబియ్యం పేదింటి ప్రతి మహిళకు సౌబాగ్యలక్ష్మి ద్వారా ప్రతి నెల మూడు వేల రూపాయలు ఇస్తారని, గ్యాస్ సిలిండర్ భారాన్ని దించి నాలుగు వందల రూపాయలకే గ్యాస్ సిలిండర్ ఇలా చాలా ఉన్నాయి అని, కారు గుర్తు పై ఓటు వేసి అదిక మెజారిటీ తో గెలిపించాలని శిరసు వంచి నమస్కరిస్తూ కోరారు. గ్రామస్తులు మేము అందరం తప్పకుండా వనమా కారు గుర్తుకే ఓటు వేస్తామని ముక్తకంఠంతో తెలిపారు. ఈ కార్యక్రమంలో గాయత్రి, శకుంతల, మంజుల, కొండలరావు, మదు, పెద్ద చిట్టెమ్మ, రజినీ, రాధిక, రమ,విజయ, సుభద్ర, ఉమ, శిరీష, కుమారి, రాద, పాపారావు, శ్రీలత, సుజాత, జయ, నరసింహారావు, వరలక్ష్మి, పావని, నాగమణి, పవిత్ర తదితరులు పాల్గొన్నారు.